# టిఆర్ఎస్ పార్టీ లో చేరిన వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్.

## శేరిలింగంపల్లి, మియాపూర్ నుండి 250 మంది టిఆర్ఎస్ పార్టీలోకి.





**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, జూన్ 26:**

రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆ పార్టీ కి గుడ్ బాయ్ చెప్పి కల్వకుంట్ల కవిత స్థాపించిన టి ఆర్ ఎస్ లో చేరారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి చేదోడు వాదోడుగా ఉంటూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ బలపడటానికి ఎంతో కృషి చేసిన వాసిలీ గత కొంత కాలంగా బిఆర్ఎస్ పార్టీ కి దూరంగా ఉంటూ వచ్చాడు.కాగా ఆయన తన అనుచరులు 250 మంది కార్యకర్తలతో కలిసి తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయనికి భారీ ఎత్తున తరలి వెళ్లి. ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన చంద్రశేఖర్ ప్రసాద్, ఆయన సతీమణి నివేదిత, రఘురాం, రవికృష్ణ ,తో పాటు పార్టీలో చేరిన వారిని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఇంతకాలం బిఆర్ఎస్ పార్టీకి ఉద్యమ సమయంలో వెన్నంటి ఉండి అహర్నిశలు కృషి చేసిన వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆయన సతీమణి నివేదిత ఆధ్వర్యంలో ఇంతమంది పార్టీలో చేరడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. పార్టీలో చేరిన కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీలో కష్టపడ్డ వారిని తాను ఎన్నడు మరువనని తెలంగాణ రక్షణ సేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. పార్టీ క్రమశిక్షణతో ముందుకు సాగుతుందని, గొప్ప లక్ష్యంతోనే పార్టీని నిర్మాణం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పార్టీ ఆడబిడ్డ పార్టీ నుండి పుట్టిందని ఆడపిల్లల కష్టాలు తనకు తెలుసని తెలంగాణ రాష్ట్రంలో ఉచిత వైద్య విద్య అందించాలన్నదే ఏకైక లక్ష్యమని తెలిపార.. నేడు విద్యా వైద్యం పేదవాడికి భారమై పోయిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు ఉండవు. ప్రైవేట్ పాఠశాలలకు వెళితే అత్యధిక ఫీజులు, సర్కారు దవకానకు పోతే ఇంటికి వస్తాము రాము తెలియని పరిస్థితి, ప్రైవేటు హాస్పిటల్ కి వెళ్తే లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఈ రెండు పేదవాడి పట్ల గుదిబండగా మారిందని ఆమె అభిప్రాయపడ్డారు. తెలంగాణా రక్షణ సేన పార్టీ ప్రశ్నించే నాయకత్వం గా ఎదగాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రం వచ్చి 80 ఏళ్ళు వచ్చిన నేటికీ ఇండ్ల పంపిణీ కొనసాగుతూనే ఉందన్నారు. పేదవాడికి ఇచ్చేదేమో కానీ కార్యకర్తలు నాయకులు బాగుపడుతున్నారని మండిపడ్డారు. నా రాష్ట్రం నా ఇంటి కుటుంబం లాంటిదనీ, నా ఇంటికి ఏమి కావాలో, నా రాష్ట్రానికి ఏమి కావాలో తెలిసిన వ్యక్తినని తెలిపారు.వాసిలీ చంద్రశేఖర్ ప్రసాద్ కు అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు.

# ప్రజల్లో భద్రతా అవగాహన పెంపే లక్ష్యం

**విద్యుత్ నిర్లక్ష్యమే అగ్నిప్రమాదాలకు మూలం**
**డీజీ విక్రమ్ సింగ్ మాన్**

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి, జూన్ 26:**

విద్యుత్ వినియోగంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చిన్న పొరపాటే భారీ అగ్నిప్రమాదాలకు దారి తీస్తుందని తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ హెచ్చరించారు. విద్యుత్ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.
జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలు (జూన్ 26 నుంచి జూలై 2 వరకు) ప్రారంభమైన సందర్భంగా గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో నిర్వహించిన "విద్యుత్ భద్రతలో అత్యుత్తమత" అంశంపై సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫైర్ అండ్ సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా--హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో, ఇంటర్నేషనల్ కాపర్ అసోసియేషన్ ఇండియా సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా "విద్యుత్ భద్రతపై సురక్షా చిట్కాలు" పోస్టర్‌ను ఆవిష్కరించిన విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ, విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నాణ్యమైన విద్యుత్ పరికరాల వినియోగం, క్రమం తప్పకుండా విద్యుత్ తనిఖీలు నిర్వహించడం, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయడం ద్వారా అగ్నిప్రమాదాలను గణనీయంగా





తగ్గించవచ్చని తెలిపారు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ, పరిశ్రమలు, సాంకేతిక నిపుణులు, ప్రజలు సమిష్టిగా పనిచేస్తే విద్యుత్ సంబంధిత ప్రమాదాలను పూర్తిగా నియంత్రించే అవకాశం ఉందన్నారు. విద్యుత్ భద్రతను మరింత బలోపేతం చేసేందుకు రూపొందించిన ఆరు సూత్రాల కార్యాచరణను సెమినార్‌లో వివరించారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన విద్యుత్ తనిఖీ అధికారి కె. నంద కుమార్, ఆర్ అండ్ బి శాఖ చీఫ్ ఇంజనీర్ లింగారెడ్డి, విద్యుత్ రంగ నిపుణులు, పరిశ్రమల ప్రతినిధులు, అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు. సమాజంలో విద్యుత్ భద్రతపై విస్తృత అవగాహన కల్పించేందుకు తెలంగాణ ఫైర్ సర్వీసెస్ కట్టుబడి పనిచేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# కొత్తూరు మత సామరస్యానికి ప్రతీకగా మొహరం పండుగ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్





**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 26**

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఆల్ మహమ్మదీయ మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో పీర్ల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాజా మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్, మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ పీర్ల పండుగ తెలంగాణలో మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. అనంతరం పీర్ దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గ్రామ ప్రజలతో కలిసి మొక్కులు తీర్చుకున్నారు. పీర్ల ఊరేగింపు గ్రామ ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో సాగింది. హిందూ, ముస్లిం సోదరులు కలిసి పాల్గొని సామరస్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అనురాధ కృష్ణా గౌడ్, మాజీ వార్డు సభ్యుడు వీరమోని వెంకటేష్ ముదిరాజ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఎండి లతీఫ్, ఎండి హసన్, ఎండి నవాబ్, ఎండి సద్దాం, ఎండి మహబూబ్, ఎండి అఫ్జల్, అడ్డు, అజీజ్, బురన్, సోయల్, ఆబేద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ గ్రామంలో పిడుగు పడి ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు.





**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 26**
**సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండలం వెంకటాపూర్ లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కొరడంతో పిడుగు పడి ఒకరు మృతి ,మరొకరికి గాయాలు. చింతకుంట అనిల్ కుమార్ తండ్రి బుచ్చయ్య గ్రామం వెంకటాపూర్ మండలం సదాశివపేట సంగారెడ్డి జిల్లా 24 సంవత్సరాల వయసు గల అనిల్ కుమార్ వైయస్ 24 సంవత్సరాలు ఈరోజు వాళ్ళ ఊరిలో నడిమి చెరువులో 1.30. గంటలకు పశు వులను మేపుతుండగా పిడుగు పడి అక్కడికక్కడే అనిల్ కుమార్ అనే వ్యక్తి మరణించడం జరిగిందని వారి అల్లుడు సిద్ధార్థ పక్కకి ఉండగా ఆయనకు గాయాలు కాగా ఆయనను ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది అని తెలియజేశారు.

## కొండాపూర్ డివిజన్‌లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**మహిళలంతా చీరలు తీసుకోవాలని గ్రూప్ అడ్మిన్ రూపా రెడ్డి పిలుపు**

**తెలుగుజ్యోతి, కొండాపూర్, జూన్ 26:**

కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ బి-బ్లాక్‌లో ఇందిరా మహిళా శక్తి పథకం కింద చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ అడ్మిన్ రూపా రెడ్డి పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రూపా రెడ్డి మాట్లాడుతూ, కొండాపూర్ డివిజన్‌లో సుమారు 300 మహిళా గ్రూపులకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన మహిళలందరూ తప్పనిసరిగా తమ చీరలను పొందాలని సూచించారు. ఏదైనా కారణంతో చీర అందని మహిళలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, ఇందిరా మహిళా శక్తి గ్రూప్ లీడర్ రూపా రెడ్డిని 9704354555 నంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని చీరలను స్వీకరించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## కొత్తూరులో మొహరం సందర్భంగా గ్రామ ప్రజలకు షార్బద్ పంపిణీ







**-- సోదరభావానికి మైనార్టీ నాయకుల**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 26**

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో మొహరం పండుగ సందర్భంగా మైనార్టీ నాయకులు యాసీన్, మజీద్, మక్బూల్, ముక్తార్, స్టార్ సద్దాం, అబిద్, మాస్టర్ హాజీ ముజమ్మిల్, సిరాజ్, బన్నీ, అయాన్, ఆహిల్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు చల్లని షార్బద్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొహరం పండుగ మత సామరస్యం, శాంతి, మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా ప్రజలకు షార్బద్ పంపిణీ చేయడం ద్వారా సోదరభావం, ఐక్యతను చాటాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.షార్బద్ పంపిణీ కార్యక్రమానికి గ్రామ ప్రజలు విశేషంగా స్పందించి పాల్గొన్నారు. మైనార్టీ నాయకుల సేవాభావాన్ని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో మాదకద్రవ్యాలకు దూరమే యువతకు బంగారు భవిష్యత్ కొత్తూరు సీఐ నరసయ్య





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 26

మాదకద్రవ్యాల వినియోగం యువత జీవితాలను చీకటిలోకి నెడుతుందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కొత్తూరు సీఐ నరసయ్య పిలుపునిచ్చారు.
అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీలో సంకల్ప్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ నరసయ్యతో పాటు నాయకులు సుదర్శన్ గౌడ్, దేవేందర్ యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొని మున్సిపాలిటీ ప్రధాన వీధుల గుండా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ నరసయ్య మాట్లాడుతూ, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల బారిన పడితే యువత భవిష్యత్ ప్రమాదంలో పడుతుందని అన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచి, చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా చైతన్యం కల్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు, యువత, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తేనే సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చగలమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచులు దయానంద్ గుప్తా, బాసు నాయక్, కొర్ర శాంతి, గోవింద నాయక్, శ్రీనివాస్, సుమిత్ర మల్లారెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, మాదారం నరసింహా గౌడ్, సోమ్లా నాయక్, అనిత శ్రీనివాస్ గౌడ్, కొత్తూరు మాజీ ఎంపిటిసి ప్రసన్న నాగరాచారి, మరి గ్రామస్తులు మొర జనార్దన్ రెడ్డి, చిలక మారి నరసింహ, శ్రీను ముదిరాజ్, కర్రల్లో సురేందర్, రవి నాయక్, బండి శ్రావణ్, వెంకటేష్ ముదిరాజ్, ఎలక్ట్రిషన్ బాలు గౌడ్, మార్వాడి సంఘం మాజీ అధ్యక్షుడు అరవింద్, పలువురు నాయకులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమీన్పూర్‌లో రూ.1.51 కోట్లతో మూడు పార్కుల అభివృద్ధికి శ్రీకారం





ప్రజల ఆరోగ్యం పచ్చదనం భవిష్యత్ తరాల కోసం ప్రత్యేక ప్రణాళిక : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
ఎమ్మెల్యేతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

అమీన్పూర్, జూన్ 26 (తెలుగు జ్యోతి ప్రతినిధి)
రిపోర్టర్ మన్నే ప్రసాద్

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు మరింత మెరుగైన జీవన వాతావరణాన్ని కల్పించడంతో పాటు కాలనీల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు కీలక అడుగు పడింది. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ కాలనీ, హెచ్ఎంటీ శిల్ప లేఔట్ కాలనీ, పీఎన్ఆర్ కాలనీల్లో రూ.1.51 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మూడు పార్కుల అభివృద్ధి పనులకు శుక్రవారం ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.తో కలిసి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.దస్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. అభివృద్ధి పనుల ప్రారంభానికి ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో ప్రతి కాలనీలో పచ్చదనం పరిరక్షణ అత్యంత అవసరమని అన్నారు. పార్కులు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఊపిరితిత్తుల్లా పనిచేస్తాయని పేర్కొన్నారు. పిల్లలకు ఆడుకోవడానికి సురక్షితమైన వేదిక, యువతకు వ్యాయామం చేసే అవకాశం, మహిళలకు ప్రశాంతమైన వాతావరణం, వృద్ధులకు నడకకు అనువైన స్థలం పార్కుల ద్వారా లభిస్తుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించడంలో పార్కులు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.

**ప్రతి డివిజన్‌లో పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యం**

పటాన్చెరు నియోజకవర్గంలోని తొమ్మిది డివిజన్లలో ఉన్న ప్రతి పార్కును దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తోందని చెప్పారు. అభివృద్ధి పనుల్లో భాగంగా పార్కుల్లో ఆధునిక వాకింగ్ ట్రాక్‌లు, చిన్నారుల కోసం నాణ్యమైన ఆట పరికరాలు, సుందరమైన ల్యాండ్‌స్కేపింగ్, అలంకరణ మొక్కలు, విశ్రాంతి కోసం బెంచీలు, విద్యుత్ దీపాలు, తాగునీటి సౌకర్యం, పారిశుధ్య నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు కల్పించనున్నట్లు తెలిపారు మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ, అమీన్పూర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ప్రజలు కోరుకునే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో అమలు చేస్తున్నామని చెప్పారు. కాలనీల్లో పార్కుల అభివృద్ధి పూర్తయిన తర్వాత ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని, ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పార్కుల అభివృద్ధి వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు కూడా దోహదపడుతుందని ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. కాలనీల్లో చెట్ల సంఖ్య పెరగడం వల్ల స్వచ్ఛమైన గాలి లభించడంతో పాటు ఉష్ణోగ్రతలు తగ్గేందుకు కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. రోజువారీ జీవితంలో ఒత్తిడిని తగ్గించేందుకు పార్కులు ఎంతో ఉపయోగపడతాయని, కుటుంబ సభ్యులు కలిసి సమయం గడిపేందుకు ఇవి ఉత్తమ వేదికలుగా మారనున్నాయని పేర్కొన్నారు. మూడు కాలనీల్లో ఒకేసారి పార్కుల అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న పార్కుల అభివృద్ధి ఇప్పుడు కార్యరూపం దాల్చడం సంతోషకరమని కాలనీవాసులు అభిప్రాయపడ్డారు. పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఇంజినీరింగ్ అధికారులు సురేష్, డీఈ వెంకటరమణ, పార్కుల విభాగం మేనేజర్ సతీష్, మాజీ కౌన్సిలర్లు ఉపేందర్ రెడ్డి, గోపాల్, జగదీష్, కృష్ణ, మహదేవ రెడ్డి, రాములు, బిజిలి రాజు, సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, కాట సునీత, మహిపాల్‌తో పాటు స్థానిక ప్రజలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ప్రజల ఆరోగ్యం, పచ్చదనం, భవిష్యత్ తరాల సంక్షేమమే లక్ష్యంగా అమీన్పూర్‌లో రూ.1.51 కోట్లతో మూడు పార్కుల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు.

# సంగారెడ్డిలో మొహరం పీర్ల పండుగ ఊరేగింపులో పాల్గొన్న తూర్పు నిర్మల డిసిసి అధ్యక్షురాలు.

మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి .
తెలుగు జ్యోతి న్యూస్ 26 జూన్ సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి, పట్టణంలో మొహరం పీర్ల ఊరేగింపులో పాల్గొన్న తూర్పు నిర్మల జగ్గారెడ్డి.
మొహరం సందర్భంగా ప్రజలకు షర్బత్ పంపిణీ చేసిన టీజీఐ ఐ సీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, తూర్పు జగ్గారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబల్లి స్వర్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షుడు అధ్యక్షురాలు కాటా సుధారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తో పాజి అనంత కిషన్, సీనియర్ నాయకులు కూన సంతోష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మైనార్టీ నాయకులు తాహిర్, కుతుబుద్దీన్, నదీమ్ కౌసర్, ఇమ్రాన్ ,అమీర్ ఖాన్ ,హకీమ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## మణికంఠ వెజిటేబుల్ షాప్ ప్రారంభించిన శ్రీ శ్రీ శ్రీ గిరీష్ న్ నాయర్




తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 26

నందిగామ మండల పరిధిలోని అయ్యప్ప టెంపుల్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన నీరజ్ చందన్ మణికంఠ వెజిటేబుల్ షాప్‌ను శ్రీ శ్రీ గిరీష్ న్. నాయర్ గురుస్వామి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ, స్థానికంగా నాణ్యమైన కూరగాయలను ప్రజలకు అందుబాటులో ఉంచే లక్ష్యంతో ప్రారంభించిన ఈ వెజిటేబుల్ షాప్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. వ్యాపారంలో నాణ్యత, నిజాయితీ, వినియోగదారుల విశ్వాసమే విజయానికి పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బంటారం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు ఎదిరే శ్రీకాంత్ గౌడ్, బంటారం జంగయ్య గౌడ్, నిరంజన్ గౌడ్, ఆకుల జ్ఞానేశ్వర్, వడ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## AS Rao Nagar లో రేపు స్వీట్ వన్ ఐదో బ్రాంచ్ ప్రారంభం

తెలుగు జ్యోతి ECIL జూన్ 26:




ప్రముఖ స్వీట్ షాప్ చైన్ స్వీట్ వన్ తన ఐదో బ్రాంచ్‌ను ాూా ఖుశీ ఛ్ఘుస్త్రుతీ మెయిన్ రోడ్‌లో రేపు, జూన్ 27న ఉదయం 10:30 గంటలకు ప్రముఖ టాలీవుడ్ హీరోయిన్ అనన్య నాగేల్ల గారు ప్రారంభించనుంది.
**బ్రాంచ్ వివరాలు:** చిరునామా: మెయిన్ రోడ్, ాూా ఖుశీ ఛ్ఘుస్త్రుతీ
ప్రత్యేక వంటకాలు: మోతిచూర్ లడ్డు, డ్రై ఫ్రూట్ హల్వా, కోవా పూరి, కరాచీ హల్వా, స్వచ్ఛమైన నెయ్యి, సంప్రదాయ పద్ధతులతో తయారుచేసే స్వీట్లకు ఈ బ్రాండ్‌కు మంచి పేరు ఉంది. "ాూా ఖుశీ ఛ్ఘుస్త్రుతీ ప్రజలకు మా సంప్రదాయ రుచులను, నాణ్యమైన స్వీట్లను అందించబోతున్నందుకు చాలా సంతోషంగా ఉంది" అని వ్యవస్థాపకులు తెలిపారు పెళ్లిళ్లు, గృహప్రవేశాలు, పండుగలు తదితర శుభకార్యాలకు బల్క్ ఆర్డర్లు స్వీకరించబడతాయి.

## కొత్తూరులో మొహరం ఉత్సవాల్లో పాల్గొన్న తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహా గౌడ్



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 26

కొత్తూరు మున్సిపల్ కేంద్రంలోని పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన మొహరం పండుగ ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ పాల్గొని, ముస్లిం సోదరులకు మొహరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మొహరం పండుగ తెలంగాణలో మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో పండుగలను జరుపుకోవడం సమాజానికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి నవాబ్, ఎండి మహమ్మద్, ఎండి లతీఫ్తో పాటు పలువురు మైనార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సోదరభావం, సామరస్య వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## ప్రైవేట్ కాలేజీల యజమాన్యాలకు ఊరట

**హైదరాబాద్ :** తెలంగాణ హైకోర్టులో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలకు స్వల్ప ఊరట లభించింది. విద్యార్థుల నుంచి ఫీజుల వసూళ్లు, ఫీజు రియింబర్స్‌మెంట్‌కు సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నంబర్ 9 లోని మార్గదర్శకాలపై హైకోర్టు స్టే విధిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడంతోపాటు.. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దంటూ సర్కార్ తీసుకొచ్చిన జీవో 9పై ధర్మాసనం తీవ్రంగా మండిపడింది.

